BHARATH SAMACHAR DIGITAL

25, సెప్టెంబర్ 2026, శుక్రవారం

భారత్ సమాచార్

గణనాథుడి లడ్డూకు రికార్డు ధర



భారత్ సమాచార్, సంగారెడ్డి జిల్లా: పటాన్‌చెరు పట్టణంలోని ఇక్రీసాట్ ఎదురుగా ఉన్న శ్రీ సంతోషిమాత ఆలయంలో గణనాథుడి లడ్డూ వేలం ఘనంగా నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ వేలంపాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని గణనాథుడి లడ్డూను దక్కించుకునేందుకు పోటీపడ్డారు.

పోటాపోటీగా వేలంపాట

భక్తుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో లడ్డూ వేలంపాట కొనసాగింది. చివరకు పార్టీ గ్రామానికి చెందిన ఓ భక్తుడు రూ.56 వేల రూపాయలకు గణనాథుడి లడ్డూను సొంతం చేసుకున్నారు. లడ్డూను దక్కించుకున్న భక్తుడికి ఆలయ నిర్వాహకులు, భక్తులు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar